జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 4 - సంచిక: 67 | 3 నవంబర్ 2025 | సోమవారం | 4 పేజీలు



## కలెక్టర్ కార్యాలయంలో మహిళా ఆత్మహత్యాయత్నం

(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన సోమవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే.. సాలంపాడు గ్రామం మండలం సాలూర కు చెందిన జయమ్మ భూమి సమస్య గురించి ప్రజావాణి కి చాలాసార్లు వచ్చినానని ఎవరు పట్టించుకోవడం లేదని దీంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమె వెంట పత్తి పంటకు సంబంధించిన పురుగుల మందు తీసుకొని రాగా బీడీ టీం వారు చెక్ చేసి ప్రజావాణిలో ఉన్న ఎసిపి నిజామాబాద్ వద్దకు తీసుకుని వెళ్ళినారు. జయమ్మ కు సంబంధించిన 2 ఎకరాల భూమిలో ఒకటిన్నర ఎకరం భూమిని అమ్మగా మిగిలిన అరెకరం భూమిని.బడిగీ శ్రీనివాసరెడ్డి అతను మిగిలిన అరేకరం భూమిని ఆక్రమించి. ఆరెకరం పొలంలోకి వెళ్ళనివ్వకుండా అడ్డుపడుతున్నాడనీ చెప్పారు. కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తీసుకున్నా అయినా కూడా తనపై చంపడానికి ప్రయత్నం చేస్తున్నాడనీ తెలిపింది. పొలానికి సంబంధించిన పూర్తి పత్రాలు తన వద్దని ఉన్నాయని తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా పరిష్కారం కావడం లేదని చెప్పారు. దీంతో మనస్థాపంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు ఆమె చెప్పింది.గమనించిన సెక్యూరిటీ సిబ్బంది ఆమె గడ్డి మందు తాగకుండా అడ్డుకున్నారు. రూరల్ ఠాణా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను అక్కడి నుంచి తీసుకెళ్లారు.



## రైతులకు.. ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

(నిజామాబాద్, ఇదీ సంగతి)

మాక్లూర్ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తో కలిసి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యం విషయమై ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వపరంగా మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేయడం జరుగుతుందని భరోసా కల్పించారు. తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా, ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, రైతుల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించడంతో తాము క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. వీరి వెంట సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, తహసీల్దార్ శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 128 ఫిర్యాదులు

(నిజామాబాద్, ఇదీ సంగతి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 128 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

